# రామగుండం ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి

## బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని : ప్రజా ఆశీర్వాద యాత్రలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 14: రామగుండం ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ కోరారు. 26వ డివిజన్ మార్కండేయ కాలనీలో మంగళవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడారు. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయన్నారు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. నియోజ కవర్గంలో 65వేల కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా ఉన్నారన్నారు. ఈనెల 18న రామగుండంకు మంత్రి కేటీఆర్ రోడ్డు షోలో ప్రజలంతా పాల్గొనాలని కోరారు. నాయకులు అడప శ్రీనివాస్, గోపు ఐలయ్య, నూతి తిరుపతి, అమరేందర్, సందీప్, రాజేశ్ పాల్గొన్నారు.

**ఆర్యవైశ్యులకు అండగా ఉంటా...**

జ్యోతినగర్, నవంబర్ 14: ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని, తనను ఆశీర్వదించి రామగుండం ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. ఎన్టీపీసీలో మంగళవారం ఆర్యవైశ్యులతో ఎమ్మెల్యే సమావేశమై మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచామన్నారు. మెడికల్ కళాశాల, ఐటీ పార్కు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం మంజూరు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఇక్కడ నగర పాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్లు రమణారెడ్డి, కృష్ణవేణి, కుమ్మరి శ్రీనివాస్, ఆర్యవైశ్య కుల సంఘం నాయకులు అంజయ్య, రాజు, రమేశ్, ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

**ఉపాధ్యాయ వృత్తి గొప్పది**

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 14: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. తిలక్‌నగర్‌లో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలోని ఉపాధ్యాయులకు అండగా తాను ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఇక్కడ అధ్యాపకులు సమ్మారావు, మొక్క రాజయ్య, బంధారపు యాదగిరిగౌడ్, సునీత, రవి, తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్‌లో చేరుతున్న కార్మికులు

# బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

## మంథని చైర్‌పర్సన్ పుట్ట శైలజ

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 14 : సింగరేణి కార్మికవర్గం బీఆర్ఎస్‌కు అండగా ఉండి పుట్ట మధూకర్ గెలుపునకు కృషి చేయాలని మంథని చైర్‌పర్సన్ పుట్ట శైలజ కోరారు. సింగరేణి సంస్థ ఆర్జీ–2 ఏరియాలోని ఓసీపీ–3 ప్రాజెక్టులో పని చేస్తున్న సింగరేణి కార్మికులు మంగళవారం యూనియన్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ముఖ్య మంత్రి కేసీఆర్ సింగరేణి కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ అడగకుండానే అనేక హక్కులు అమలు చేశారని గుర్తు చేశారు. కార్మిక పక్షపాతి కేసీఆర్‌కు సింగరేణి కార్మిక వర్గం అండగా ఉండాల్సిన ఆవశ్యకత ఉంద న్నారు. మంథనిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల మధ్యలో వుంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న మధుకు అండగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఐదేండ్లుగా హైదరాబాద్‌లో ఉండి కాలం గడిపాడే తప్ప చేసిన అభివృద్ధి ఏమీలేదని విమర్శించారు. అలాంటి నాయకుడిని గెలిపించుకుంటే మంథని నియోజక వర్గ అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు కొంగర రవీందర్, ఆటుకుల రవీందర్‌రెడ్డి, కొండ్ర స్టాలిన్‌గౌడ్, మారుపాక రాజయ్య, పాశంశ్రీను, బుర్ర ముత్యాలు, ఆర్‌బీ శ్రీనివాస్, పైడిద్ద, కే.సురేశ్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

జ్యోతినగర్, నవంబర్ 14: రామగుండం నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ ఆమోదం పొందిన అభ్యర్థులతో సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేశ్‌సింగ్ రాణా మంగళవారం ఎన్టీపీసీ ఈడీసీ మిలినీయం హాల్‌లో సమావేశం నిర్వహించారు. ప్రచార వాహనాలు, ప్రచారం కార్యక్రమాల అనుమతులపై సూచనలు చేశారు. సువిధ పోర్టల్‌పై అవగాహన కల్పించారు. ప్రచార పోస్టర్లు, వీడియోలు, ఆడియో సాంగ్స్‌లను జిల్లా ఎంసీఎంసీ ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. ఈసీ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అభ్యర్థులపై క్రిమినల్ కేసులు ఉంటే వాటిని ఎలక్ట్రానిక్ మీడియా, న్యూస్ పేపరులో ఈ నెల 16 నుంచి 27తేది మధ్య మూడుసార్లు యాడ్ ఇవ్వాలన్నారు. ఈ యాడ్ ఖర్చును అభ్యర్థుల వ్యయ పట్టికలో నమోదు చేయాలని సూచించారు. అలాగే సువిధ పోర్టల్‌పై అవగాహన కల్పిస్తు ప్రచార కార్యక్రమాల అనుమతి కోసం సమయం, తేదీ, లోకేషన్ లేదా వార్డు పేర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రచారానికి 48 గంటల ముందు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 15న సాయంత్రం 3గంటల చివరి తేదిగా తెలిపారు. ఉపసంహరణకు సంబంధించిన ఫామ్ 5 వివరాలను వివరించారు. ఆర్వో అరుణశ్రీ, సహాయ వ్యయ పరిశీలకులు అశోక్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఏఆర్‌ఓలు కుమారస్వామి, రామ్మోహన్‌రావు, జ్యోతి ఉన్నారు.

# జేబీసీసీఐ 11వ స్టాండరైజేషన్ కమిటీ సమావేశం

గోదావరిఖని, నవంబర్ 14: జేబీసీసీఐ 11వ స్టాండరైజేషన్ కమిటీ సమావేశం మంగళవారం న్యూఢిల్లీలో జరిగింది. పలు అంశాలను చర్చించిన తర్వాత నిర్ణయాలు తీసుకున్నట్లు బీఎంఎస్ జనరల్ సెక్రెటరీ సుధీర్ గుర్డే తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు, పీఎల్ఆర్ బోనస్ ఇవ్వాలని డిమాండ్‌పై అక్టోబర్ 17న సీఎండీ సమావేశంలో చర్చించిన తర్వాత యాజమాన్యం కమిటీని ఏర్పాటు చేసిందని, నివేదిక వచ్చిన తర్వాత డిసెంబర్‌లో చొరవ తీసుకుంటామని చెప్పినట్లు తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికుల హెచ్‌పీసీ వేతనాలను పర్యవేక్షించడానికి సబ్ కమిటీ ఏర్పాటు చేశారని, జేబీసీసీఐ ఒప్పందం ప్రకారం అన్ని అలవెన్సులు అమలు చేయడానికి ఒక వారం లోపు జారీ చేయబడుతుందని, రిటైర్డు ఉద్యోగి బకాయిలు, వార్షిక బోనస్ త్వరలో చెల్లించబడుతుందని, ఓటీ సీలింగ్ రూ.58775తో చేశామని, మును పటి లాగానే సీపీఆర్ఎంఎస్ వ్యాధి చికిత్స కోసం భార్యాభర్తలకు సంవత్సరానికి రూ. 50వేలు చెల్లించడానికి ఆఫీసు ఆర్డర్ త్వరలో జారీ చేయనున్నట్లు వివరించారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ కోసం జాయింట్ కమిటీ ఏర్పాటు చేయనున్నారు.

# సహకార వారోత్సవాల పోస్టర్ విడుదల

పెద్దపల్లి, నవంబర్14: ఈనెల 14 నుంచి 20 వరకు అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సహకార వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ మంగళవారం విడుదల చేశారు. దేశాన్ని 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనకు సహకార సంస్థల పాత్ర అనే అంశంతో సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా సహ కార సంస్థల విజయగాధలు వ్యాప్తి చేయడం, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించ చుకోవడానికి వినియోగించుకోవాలని సూచించారు.

# జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ఫర్టిలైజర్ సిటీ : కారుగుర్తుకు ఓటు వేయాలని హమాలీలను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 14: రామగుండం ఎమ్మెల్యేగా కోరుకంటి చందర్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం గౌతమీనగర్‌లోని రైస్ మిల్లుల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేపట్టారు. హమాలీ కార్మికులను కలిసిన కారుగుర్తుకు ఓటేసి మరోసారి రామగుండం ఎమ్మెల్యేగా చందర్‌ను గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నల్లాల ప్రణీత్‌బాబు, నీలి రాజ్‌కుమార్, ప్రశాంత్, మేకల కొమురయ్య, కంది చంద్రయ్య, రాజ్‌కుమార్, కొమురయ్య, మాజీ ఉపసర్పంచ్ చిలుముల నాగరాజు ఉన్నారు.

**21డివిజన్‌లో..**

జ్యోతినగర్(రామగుండం): రామగుండం పట్టణం 21వ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేశారు. ఇక్కడ నాయకులు సిరంశెట్టి శ్రీనివాస్, ఎండీ అతారుద్దీన్, వేణుగోపాల్, తిరుపతి, రవి, గణేశ్, సాజిద్, రమేశ్, పెరక శంకర్, గూడురు వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, షాహిదా, సరిత, ప్రమీల, శోభరాణి, పద్మ, లక్ష్మీ ఉన్నారు.

**ఇంటింటా ప్రచారం**

జ్యోతినగర్, నవంబర్ 14: బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ మంగళ వారం సాయంత్రం ఎన్టీపీసీ పట్టణం అన్నపూర్ణ కాలనీలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు బుర్ర శంకర్‌గౌడ్, ఈదునూరి శంకర్, వీరలాల్, మెట్టుపల్లి అనిల్‌రావు, విజయ్‌గౌడ్, మల్లేశం, వంశీ, దుర్గాప్రసాద్, మహేందర్, సతీశ్, కుమార్, సత్యం, శంకర్, కిశోర్, చంద్రయ్య, రామకృష్ణ ఉన్నారు.

**కోరుకంటిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

గోదావరిఖని, నవంబర్ 14: నియోజక వర్గంలోని యాదవులంతా ఐక్యంగా ఉండి బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు గోపు ఐలయ్య యాదవ్ కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ యాదవులకు గతంలో ఏ ప్రభుత్వం చేయనివిధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ యాదవులకు కమ్యూనిటీ హాలు నిర్మించడానికి రూ.30లక్షలు మంజూరు చేసి భూమి పూజ చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో కోటి రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్, రామగుండంలో కోరుకంటి చందర్ యాదవులకు చేస్తున్న మేలును గుర్తించి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు. సమావేశంలో నాయకులు గుంపుల ఓదెలు, ఎంచర్ల మహేశ్, గుంపుల లక్ష్మీ, రమ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఫర్టిలైజర్ సిటీ : మ్యానిఫెస్టో పత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జ్యోతినగర్ : బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు